

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 8 జనవరి 2026 8 పేజీలు




### కొత్త టెక్నాలజీలకు

# కామారెడ్డి సైన్స్ ఫెయిర్ వేదిక కావాలి

### - జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని అబ్దుల్ కలాం వేదిక విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని బుధవారం రోజున ఘనంగా ప్రారంభించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన ఆవిష్కరణ జరగాలని 53వ బాల వైజ్ఞానిక ప్రదర్శన ఇన్స్పైర్ మనక్ ప్రదర్శనలు బుధ వారం రోజున కామారెడ్డి జిల్లా కేంద్రంలోని విద్యానికేతన్ స్కూల్లో అంగరంగ వైభవంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జైరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్



ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి పలువురు నాయకులు ఎస్సీఆర్టీ డైరెక్టర్ రమేష్ ఆర్ జె డి సత్యనారాయణ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సబ్ అధ్యక్షత వహించిన జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మాట్లాడుతూ గత 15 రోజులుగా 27 ప్రత్యేక కమిటీల ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని ప్రతి కమిటీకి ఒక గెజిటెడ్ అధికారిని నియమించుకొని రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల సౌకర్యాలతో ఈ సైన్స్ ఫెయిర్‌ను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి(మిగతా 2లో)



# క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయి

### - బాన్సువాడ నియోజ కవర్గ శాసనసభ్యుడు పోచారం శ్రీనివాసరెడ్డి

**సూర్యబాన్సువాడ రూరల్**

క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యుడు పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం క్రీడా వార్షిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నమ్మకం ఉంటే అంతర్జాతీయ క్రీడాకారులుగా రాణించవచ్చన్నారు. గ్రామీణ స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వేడుకల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో (మిగతా 2లో)



### మారుతున్న కాలానికి అనుగుణంగా

# నూతన ఆవిష్కరణలు జరగాలి

### - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా**

మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు నూతన ఆవిష్కరణలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని విద్యానికేతన్ హై స్కూల్లో రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 53వ బాల వైజ్ఞానిక ప్రదర్శన ఇన్స్పైర్ మన ప్రదర్శనలను విద్యానికేతన్ హై స్కూల్లో అబ్దుల్ కలాం ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. చిన్న వయసులోనే పరిశోధనాత్మక ఆలోచనలు అలవాడితే భవిష్యత్తులో దేశ అభివృద్ధికి బలమైన పునాది పడుతుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ నామానాలు ప్రశంసనీయమని వారికి మార్గ నిర్దేశం చేసిన ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ షెట్కర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యాశాఖ చేప చేపట్టే ఏ కార్యక్రమానికైనా తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. విద్యార్థుల్లో నూతన కొరవడిని పెంచే విధంగా విద్యాశాఖ కార్యక్రమాలు(మిగతా 2లో)






# ఓటర్ లిస్ట్ అభ్యంతరాలు వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయము లో మున్సిపల్ ఎన్నికలపై మున్సిపల్ అధికార్లు, వార్డు ఆఫీసర్, బిల్ కలెక్టర్లతో బుధవారం రోజున ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగ్‌లో భాగముగా డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసిన ఓటరు లిస్ట్‌లో అభ్యంతరాలు వచ్చిన వాటిని సవరించి వెంటనే ఫైనల్ ఓటర్ జాబితా తయారు చేసి రేపు మధ్యాహ్నం 4.00 గంటల వరకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ మీటింగ్ లో గౌరవ అడిషనల్ కలెక్టర్ ఒ ప్రత్యేక అధికారి, ఆర్డిఓ వీణ కామారెడ్డి తహసిల్దార్ జనార్ధన్ ఇంచార్జీ కమిషనర్ , టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్ ఆర్ ఐ గోపాల్ రెడ్డి కార్యాలయ అధికారులుఇతర సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

### ఆత్మాభిమానం పేరుతో

# కవిత కన్నీళ్లు డ్రామా

### - కేసీఆర్ దోచుకున్న దాంట్లో వాటా ఇవ్వలేదన్నదే అసలు బాధ

### - రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి

**సూర్య మోపాల్.**

ఆత్మాభిమానం పేరుతో అసెంబ్లీలో ఎమ్మెల్సీ కవిత కన్నీళ్లు పెట్టుకోవడం పూర్తిగా డ్రామా అని, కేసీఆర్ దోచుకున్న సొమ్ములో తనకు వాటా ఇవ్వలేదన్నదే అసలు కారణమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతి రెడ్డి తీవ్రంగా విమర్శించారు. దర్పల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అధికారులు ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మ ఉషాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్పల్లి, సిరికొండ, ఇందాలవాయి మండలాలకు చెందిన 200 కుటుంబాలకు రూ.2 కోట్ల (మిగతా 2లో)



# కొత్త టెక్నాలజీలకు కామారెడ్డి సైన్స్ ఫెయిర్ వేదిక కావాలి

**(మొదటి పేజీ తరువాయి)**

సైన్స్ ఫెయిర్ ను ఏర్పాట్లను సమీక్షంచిన జిల్లా కలెక్టర్ విద్యార్థులకు ముఖ్యంగా మంచినీటి వసతిని భోజన వసతిని సౌకర్యవంతంగా ఉంచాలని బావి శాస్త్రవేత్తలను అనుగుణంగా వాతావరణాన్ని కల్పించాలని వారిలో కొత్త ఆలోచనలను రెక్కిపించి రాబోవు తరాలకు సౌకర్యవంతమైనటువంటి పరిశోధనలు చేసే దిశగా వారి ఆలోచనల దృక్పథన్ని పెంపొందించేలా కృషి చేయాలని సూచించడం జరిగింది ప్రతి సంవత్సరం జరిగే కార్యక్రమమే అయినప్పటికీ ప్రస్తుత ఆధునిక రైట్ వేగంతో దూసుకుపోతున్న తరుణంలో నూతన ఆవిష్కరణల అవశ్యకత ఎంతైనా ఉందని ఆ దిశగా కామారెడ్డి సైన్స్ ఫెయిర్ కేంద్ర బిందువు కావాలని సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర అధికారులు తదితరులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు సంబంధిత పాఠశాలల విద్యార్థులు ఆయా జిల్లాల నుంచి వచ్చిన పాఠశాలల ఉపాధ్యాయ విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఒక క్రమశిక్షణగా సంబంధిత పాఠశాలల విద్యార్థులు వీక్షంచే దిశగా పగడ్బందీగా ప్రణాళికలు రూపొందించి సైన్స్ ఫెయిర్ ను నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కామారెడ్డి పట్టణ పోలీసులు ఈ కార్యక్రమానికి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా పోలీసు వర్గాలు తెలిపాయి.

# మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన ఆవిష్కరణలు జరగాలి

**(మొదటి పేజీ తరువాయి)**

చేపట్టాలన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతను పెంపొందించడంలో సైన్స్ టీచర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో కొత్త ఆవిష్కరణలకు ప్రేరణ ఇచ్చి భవిష్యత్తు శాస్త్రవేత్తలను తయారు చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మాట్లాడుతూ గత 15 రోజులుగా 27 కమిటీలను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులను ప్రతి కమిటీకి గెలిచాడాన్ని కన్వీనర్ గా నియమించినట్లు తెలిపారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటపాట్లు జరగకుండా నిరంతరం సమీక్షస్తూ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. విద్యార్థులందరూ కూడా సౌకర్యవంతమైన వాతావరణంలో తమ ప్రదర్శనలను ప్రదర్శించి ఉన్నతమైన ప్రదర్శనలను సౌత్ ఇండియా స్థాయికి చేరాలని ఆశీర్వదించారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ కామారెడ్డి లో జరగడానికి సహకరించిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు .కామారెడ్డి జిల్లాలో ఎక్కడలేని విధంగా జిల్లా కలెక్టర్ గారి సాయంతో స్కాయి వాచ్ క్లబ్బులు ఇస్రో పర్యటనలు ఎన్వేషణల కొరకు ప్రోత్సాఖాలు వంటి వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల జిజ్ఞాస పెరుగుతుందన్నారు. విద్యాశాఖ తరఫున చేస్తున్న ప్రయత్నాలకు జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు సహాయ సహకారాలు అందిస్తూ సైన్స్ రంగంలో మన జిల్లా వాసులు ముందుకు వెళ్లడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఎస్ ఆర్ డి డైరెక్టర్ రమేష్, ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి లు అతిథులుగా పాల్గొన్నారు. 33 జిల్లాల నుంచి విద్యార్థులు తమ ప్రదర్శనలను ప్రదర్శించేందుకు ఉపాధ్యాయులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ కుమార్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంగల వెంకటి, రాజ్ గంగారెడ్డి, టి పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు మనోహర్ రావు, ప్రతాప్ రెడ్డి, ఆయా ఉపాధ్యాయ సంఘాల జిల్లా ప్రతినిధులు, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాజీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ లు లోయపల్లి నర్సింగ్ రావు, పండ్ల రాజు, విద్యానికేతన్ హై స్కూల్ ప్రోప్రైటర్ కవి, ప్రిన్సిపల్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్‌గా భిక్షపతి

**సూర్య పెద్ద కొడప్గల్**



పెద్ద కొడప్గల్ నూతన తహసిల్దార్ గా భిక్షపతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసిల్దార్ గా పనిచేసిన అనిల్ కుమార్ బదిలీ పై వెళ్ళారు. కాగా నూతన తహసిల్దార్ కు సిబ్బంది శాలువాతో సత్కరించారు.

## ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి.

**సూర్య మోపాల్**

వాహన దారులు ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ సురేష్ కుమార్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా దాతల సహకారం తో పోలిష్ శాఖ ఆధ్వర్యంలో పలువురు వాహనదారులకు ఆయన ఉచితంగా హెలిమెంట్లను అందజేసి మాట్లాడారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెలిమెంట్లను ధరించాలని సూచించారు. తల్లి దండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని పేర్కొన్నారు. అంతకు ముందు ఎస్ ఎచ్ వో సుస్మిత తనకుర్దు, నర్సింగ్ పల్లి, సర్పంచులు, సర్వాణి ప్రయివేట్ పాఠశాల సహకారంతో ప్రధాన రోడ్డు మూల మలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను ట్రాక్టర్ తో తొలగించారు. మోపాల్ సర్పంచ్ రవికుమార్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండలం జలాల్ పూర్ గ్రామం లో చెత్తను బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో తొలగింఛీ పరిసరాలను శుభ్రం చేపించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండేటి మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ మూగ బోజన్న , పంచాయితీ కార్యదర్శి దేవేందర్, వార్డు సభ్యులు కుంట శేఖర్, గుండు రాజేందర్, ఉల్లెంగా లక్ష్మ,సుద్దపల్లి గంగు, ప్యాట్ల గంగుబాయి, ఎంబరీ నాగేష్ , రాటం సాగర్ , కారోబర్ వేణు , గద్దుంద ప్రదీప్ పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులకు సన్మానం

**సూర్య వేల్పూర్**



మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందిన సర్పంచులకు ఉప సర్పంచ్ ల కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేల్పూర్ మండల కేంద్రంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన సర్పంచులు ఉపసర్పంచ్లు గ్రామాల అభివృద్ధికి సహకరించి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. స్థానిక ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మునుముందు జరగబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో పార్టీ గెలుపునకు కృషి చేయాలని అన్నారు .ఇట్టి సన్మాన కార్యక్రమాన్ని వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు నర్సారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు, సర్పంచులు, వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు చిన్నారెడ్డి శోభన్ రెడ్డి రమణ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్ కేసును ఛేదించిన పోలీసులు

**- ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలు..**

**- ఇద్దరు గొలుసు దొంగలు అరెస్ట్...**

**సూర్య ఇందూరు**




నిజామాబాద్ నగరం పరిధిలో ఇటీవల సుభాష్ నగర్ లో జరిగిన చైన్ స్నాచింగ్ కేసును చేయించినట్టు మూడవ టౌన్ ఎస్ఐ హరిబాబు తెలిపారు. బుధవారం మూడో టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్ హెచ్ ఓ మాట్లాడుతూ... సుభాష్ నగర్ లో ఒక మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు చోరీ కేసులో సిసిఎస్ ఇన్స్పెక్టర్ సురేష్ సిబ్బంది,3 వ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది గత 10 రోజులుగా చైన్ స్నాచింగ్ నేరస్తుల గురించి వెతికినట్టు తెలిపారు. బుధవారం మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కు చెందిన షేక్ మహ్మద్ కైఫ్ (25).అద్నాన్ (22) అనే ఇద్దరిని అరెస్టు చేశారు అని తెలిపారు.సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో చైన్ స్నాచింగ్లకు పాల్పడుతున్నట్లు విచారణలో ఒప్పుకున్నారు. పోలీసులు విచారణ లో గతంలో 29 డిసెంబర్ 2025 న నిజామాబాద్ నగరంలో సుభాష్ నగర్ ప్రాంతంలో ఒంటరిగా ఉన్న ఒక వృద్ధ మహిళ మెడలోని బంగారు చైన్ను లాక్కొని పరారైనట్లు వెల్లడించారు.ఈ కేసులో మరో నిందితుడు అమన్ పటేల్ పరారీలో ఉండగా,అతని కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయి

**(మొదటి పేజీ తరువాయి)**

రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీష్ కార్పొ రేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, ఇంటర్మీడియట్ నోడెల్ అధికారి షేక్ సలాం, మున్సి పల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మాభిమానం పేరుతో కవిత కన్నీళ్లు డ్రామా

**(మొదటి పేజీ తరువాయి)**

విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ద్రోహులకు ఆసరా ఇచ్చింది కవితే కదా అని ప్రశ్నించారు. ఎందరో ప్రజలు కన్నీళ్లు పెట్టుకున్నప్పుడు ఆమెకు ఆత్మగౌరవం గుర్తుకు రాలేదా అని నిలదీశారు. తెలంగాణపై రూ.9 లక్షల కోట్ల అప్పుల భారం మోపి, ఫామ్ హౌస్‌ల్లో హాయిగా ఉంటూ, దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన రాహుల్ గాంధీ కుటుంబంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికీ స్వంత ఇల్లు లేని కుటుంబాన్ని పట్టుకుని అహంకారంగా మాట్లాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేసీఆర్ మరోసారి ఇలాంటి ప్రవర్తన కొనసాగిస్తే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని తెలిపారు.మహిళలకు 'స్వశక్తి' పేరుతో వడ్డీ లేని రుణాలు అందించి స్వావలంబన వైపు నడిపిస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం, దేశఉవిదేశాల నుంచి భారీ పెట్టుబడులతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఈ అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నేతలకు ఓర్వలేక కళ్లు మండుతున్నాయని, బీజేపీ దేశాన్ని అమ్ముకుంటూ కూడా కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం విడ్డూరమని అన్నారు. తెలంగాణను రైజింగ్ తెలంగాణగా, గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. రానున్న రోజుల్లో స్థలాలు లేని పేదలకు 75 గజాల స్థలంలో ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం రామడుగు ప్రాజెక్ట్ ఆయకట్టు కింద వరి పొలాలకు సాగునీటిని విడుదల చేశారు. అలాగే దమ్మన్నపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రెండు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, ఇమ్మడి గోపి, దర్పల్లి సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, మాజీ సొసైటీ చైర్మన్ చెలిమెల మల్లికార్జున్, జనార్ధన్ రెడ్డి, తహసీల్దార్ టి. శాంత, ఎంపీడీఓ లక్ష్మరెడ్డి, వివిధ శాఖల అధికారులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు, మండల నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదలనివారణకుహెల్మెట్ తప్పనిసరి.

**- జిల్లా జడ్జి భారత లక్ష్మ..**

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్,త్రిబుల్ రైడింగ్ వంటి అంశాలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారత లక్ష్మ ఆందోళన వ్యక్తం చేశారు.విద్యుత్ వాహనాలకు హెల్మెట్ అవసరం లేదనే ప్రచారాన్ని ఖండించారు.ద్విచక్ర వాహనాలు ఏవైనా, పెట్రోల్ లేదా విద్యుత్ వాహనాలైనా, నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,కార్లలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలని ఆమె సూచించారు. వాహనం నడుపుతున్నప్పుడు ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని ఆమె హెచ్చరించారు.

## డిప్యూటీ ఎమ్మార్వో బదిలీ

**సూర్య- బిక్కనూర్**



మండల డిప్యూటీ ఎమ్మార్వో రోజారెడ్డి బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఆమెను బిబిపేట్ మండలానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె స్థానంలో రాజంపేట డిప్యూటీ ఎమ్మార్వో సంతోషిని బిక్కనూర్ డిప్యూటీ ఎమ్మార్వో గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎమ్మార్వో రోజారెడ్డి మాట్లాడుతూ తనకు సహకరించిన తోటి సిబ్బందికి, ఎమ్మార్వో కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా డాక్టర్ లూయి బ్రెయిలీ 217వ జయంతి వేడుకలు










**సూర్య ఇందూర్**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ కు సమీపంలో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అందుల వనరుల కేంద్రం ఆవరణలో అంధుల జీవనజ్యోతి, అక్షర ప్రదాత, బ్రెయిలీ లిపి నిర్మాత డాక్టర్ లూయి బ్రెయిలీ217వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షమ అధికారిని రసూల్ బి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ, నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లూయి బ్రెయిలీ ఒక లిపి కాదని అందుల ఆశాజ్యోతి గా మహోన్నత మార్గానికి శ్రీకారం చుట్టారని వారు పేర్కొన్నారు.. అందుల అభ్యున్నతికి అందత్వమనేది ఒక అడ్డు కాదని వారు ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారిలో ఆత్మవిశ్వాసం కల్పించే దిశగా తన తండ్రి ప్రోత్సాహం ద్వారా లిపిని తయారు చేయడం జరిగిందని తెలిపారు.. సర్వేంద్రియానం నయనం ప్రధానం అని పెద్దలు చెప్పడం జరిగిందని కళ్ళులేకున్నప్పటికీ ప్రపంచాన్ని ఏ విధంగా చూడడం అనేది ఆయన ఆలోచన ద్వారా బ్రెయిలీ లిపి లిఖించేందుకు ముందుకు రావడం జరిగిందని చెప్పారు. ఎప్పుడైతే ఎన్ని అడ్డంకులు వచ్చినప్పటికీ దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ ఎవరు కూడా నిరాశ నిశ్రుహలకు గురి కాకుండా ఉండేందుకు ఆత్మవిశ్వాసం ధైర్యం ఆశ అనేది కలిగి ఉన్నప్పుడే వారు ఉన్నత స్థాయికి కచ్చితంగా ఎదగడం జరుగుతుందని తెలిపారు.. అలాగే స్నేహ సొసైటీ మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి , కార్యదర్శి సిద్దయ్య మరియు స్నేహ సొసైటీ ఉపాధ్యాయ సిబ్బంది మరియు జిల్లా మహిళా శిశు సంక్షమ శాఖ ప్రతి ఒక్కరి సహకారం తోస్నేహా సొసైటీ దివ్యాంగ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు.. అలాగే గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకోవడం జరిగిందని తెలిపారు.. సకలాంగులకు దీటుగా స్నేహ సొసైటీ విద్యార్థినీ విద్యార్థులు రికార్డులు సృష్టిస్తున్నారని చెప్పారు.. అలాగే ఆగస్టు 15 వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సైతం జాతీయ సమైక్యత పాటపై సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ఒక గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు.. అలాగే దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ కూడాను చాలామంది సైంటిస్టులుగా ఒక ఐఏఎస్ ఐపీఎస్ మరియు ప్రభుత్వ ఉద్యోగాల్లో సైతం రాణించడం జరిగిందన్నారు.. ఉన్నత స్థాయికి ఎదగడానికి ఏది అడ్డు కాదని స్నేహ సొసైటీ దివ్యంగా విద్యార్థులు సైతం నిరూపిస్తున్నారని వారు అభినందించారు.. ప్రతి తల్లిదండ్రులు పిల్లల్లో ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ ఉన్నతస్థాయికి ఎదిగే దిశగా ప్రోత్సాహం అందించాలని సూచించారు.. ఇదిలా ఉండగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య దృష్టికి దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకురావడం జరిగింది.. అందుకు అనుగుణంగా వెంటనే స్పందించిన పోలీస్ కమిషనర్ వారి సమస్యలకు అలాగే దివ్యాంగులకు ప్రజలకు ఉపయోగపడే మంచి ఆలోచన అనేది తీసుకురావడం సంతోషక రమన్నారు.. అలాగే ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిరపడినటువంటి వారు ఎదుర్కొంటున్న సమస్యలను సైతం అధిగమించే దిశగా ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ను సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.. అయితే డయల్ 100 అనేది ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా దృష్టికి వచ్చేది కానీ అవగాహన లోపము మరి ఇంకా ఏ ఇతర సమస్యలు మరోసారి పూర్తిస్థాయిలో తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగఉద్యోగులు గాని విద్యార్థులు గాని ఎదుర్కొంటున్న సమస్యలు అనేది పసిగట్టి చెప్పడం ద్వారా వారి సమస్యలను తీర్చేందుకు పోలీస్ శాఖ సైతం కృషి చేస్తుందని తెలిపారు.. ఏదైతే అంద విద్యార్థుల ఉన్నతి కోసం లూయి రచించిన లిపి ఆయన ఆశయాలను సాధించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కష్టపడాలని సూచించారు.. అనంతరం నోటుబుక్కులను పెన్నులను పంపిణీ చేశారు. స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య అందుల వనరుల కేంద్రంలో ఉన్న వసతులు మరియు దివ్యాంగ విద్యార్థుల ఉన్నతి కోసం కావలసిన సౌకర్యాలను జిల్లా సంక్షమ అధికారిని దృష్టికి తీసుకురావడం జరిగింది.. అలాగే జిల్లా సంక్షమ అధికారి రసూల్ బి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల్లో రాణించడం దివ్యాంగుల ఉన్నతికి నిదర్శనం అన్నారు అలాగే కంప్యూటర్ శిక్షణను ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు... ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, అర్బన్ సిడిపిఓ సౌందర్య, అంద ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సాయన్న ,ఎజజూా అధ్యక్షుడు సాగర్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఆరోగ్య రాజు మరియు 100 నిరుద్యోగుల సంఘం అధ్యక్షుడు ఇలియాజుద్దీన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సిపి సాయి చైతన్య స్నేహ సొసైటీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు అంద విద్యార్థిని రజిని స్నేహ సొసైటీ పాఠశాలకు 50 వేల విలువైన క్లాస్ రూమ్ బెంచీలను విరాళంగా అందించారు.

## మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడమే లక్ష్యం

**సూర్య- బిక్కనూర్**



మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని, మండలంలోని అంతంపల్లి గ్రామ సర్పంచ్ మంజుల సంజీవరెడ్డి చెప్పారు. బుధవారం గ్రామానికి చెందిన నిహారిక అనే మహిళకు ఐపి ద్వారా మూడు లక్షల విలువ చేసే వెయ్యి నాటు కోళ్లను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సురేష్ కుమార్, ఐపి ఎపిఎం సాయిలు,సిసి స్వాతి, ప్రమోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచుల సమావేశం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో బాల్ కిషన్ తెలిపారు. అనంతరం సర్పంచ్ గా గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ కొన్ని విధి విధానాలను సర్పంచ్లకు తెలియపరిచారు. అదేవిధంగా తాసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అధికారులకు చేరవేసినట్లయితే సమస్య పరిష్కారానికి ముందుంటామని అన్నారు. అనంతరం గెలుపొందిన సర్పంచ్ లకు అందరికీ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి సమావేశానికి పంచాయతీ కార్యదర్శులు కూడా హాజరయ్యారు. అలాగే మండల అభివృద్ధి అధికారుల సిబ్బంది తహసిల్దార్ శ్రీకాంత్ ఎంపిడిఓ బాలకిషన్ ఎంపీ ఓ సాయిలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమావేశ ప్రాంగణ పరిశీలన

**సూర్య- భిక్కనూరు**



మండల కేంద్రంలో ఫిబ్రవరి ఒకటో తేదీన నిర్వహించనున్న, రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య తొలి కార్యవర్గ సమావేశం నిర్వహించే సభాస్థలిని,శాశ్వత ఛైర్మెన్ వెన్నశీపల్లి జగన్మోహన్ శర్మ, ప్రధాన కార్యదర్శి వైద్య ప్రభాకర్ శర్మ,రాష్ట్ర సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు నమిలికొండ కిరణ్ కుమార్,రాజశేఖర కులకర్ణి, కమలంపేట రవిశంకర్, విజయ భాస్కర్,రాష్ట్ర అర్చక విభాగ అధ్యక్షుడు కొడకండ్ల రామగిరిశర్మ లు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అర్చక విభాగ అధ్యక్షుడు రామగిరి శర్మ చేస్తున్న కృషి మరువలేనిదని, సంఘ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. రాష్ట్రం నలుమూలల నుండి సంఘ సభ్యులు పెద్ద ఎత్తున తరలి వస్తారని వారు చెప్పారు

## అక్కుప్రెషర్ చికిత్స శిబిరం ప్రారంభం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అక్యుప్రెషర్ చికిత్స శిబిరం ప్రారంభం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి బాల్కొండ ఎస్సై శైలేందర్ వచ్చి ప్రారంభించడం జరిగింది. కిసాన్ నగర్ పరిసర గ్రామాల వారు ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నారు.. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే మధ్యాహ్నం 4 గంటల నుండి ఎనిమిది గంటల వరకు వారం రోజులు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది అని అన్నారు. ఒళ్ళు నొప్పులు కాళ్ల నొప్పులు మెడ నొప్పులు ఇతర నొప్పులకు ప్రత్యేకమైన చికిత్స కలదు అని డాక్టర్ పంకజ్ తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మన్ జ్ఞాన సాగర్ రెడ్డి, సెక్రటరీ దినేష్ పటేల్ ట్రెజరీ చాకులింగం తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచుల సమావేశం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో బాల్ కిషన్ తెలిపారు. అనంతరం సర్పంచ్ గా గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ కొన్ని విధి విధానాలను సర్పంచ్లకు తెలియపరిచారు. అదేవిధంగా తాసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అధికారులకు చేరవేసినట్లయితే సమస్య పరిష్కారానికి ముందుంటామని అన్నారు. అనంతరం గెలుపొందిన సర్పంచ్ లకు అందరికీ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి సమావేశానికి పంచాయతీ కార్యదర్శులు కూడా హాజరయ్యారు. అలాగే మండల అభివృద్ధి అధికారుల సిబ్బంది తహసిల్దార్ శ్రీకాంత్ ఎంపిడిఓ బాలకిషన్ ఎంపీ ఓ సాయిలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్ తహసిల్దారుగా సవాయిసింగ్ బాధ్యతలు స్వీకరణ

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండలం తహసిల్దార్ గా సవాయి సింగ్ బదిలీపై బీర్కూర్ మండల బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాల మేరకు బీర్కూరు మండలానికి బదిలీపై రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఇక్కడ పనిచేసినటువంటి తహసిల్దార్ భుజంగరావు నిజాంసాగర్ మండలానికి బదిలీపై వెళ్లడంతో నూతనంగా బాధ్యతలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమాజాన్ని ఉన్నతీకరించడంలో విద్యదే కీలకమైన పాత్ర

**- ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కృష్టారెడ్డి**

**సూర్య ఇందూరు**

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలను బుధవారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కృష్టారెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... విద్యను ఉన్నతీకరించే ప్రయత్నంలో విశ్వవిద్యాయాలు సంస్కరణలు చేపడుతున్నాయి. ఉన్న సమస్యలను అధిగమిస్తూ వ్యవస్థలో మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నామని, ఎన్.ఈ.పి.ఆధారంగా విద్యార్థి కేంద్రీకంగా విద్యలో గుణాత్మకమైన మార్పుల కోసమే డిగ్రీ, పి.జి. పాఠ్యప్రణాళికల మార్పులు చేపడుతున్నామని, రీసెర్చ్ అవార్డ్స్, లెర్నింగ్ మెటీరియల్స్, సెంటర్ ఫర్ ఫ్లైన్స్, పీర్ రివ్యూడ్ జర్నల్స్ తదితర అంశాలను రూపొం దించి వెబ్సైట్లో పొందుపరచమని, అధ్యాపకులు మరింత కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్:పి. రామ్మోహన్ రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్:ఎస్. రంగరత్నం,పిఆర్ఓ దండు స్వామి, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ రామస్వామి, అధ్యాపకులు రంజిత,వినయ్ కుమార్,ముత్తెన్న, చంద్రశేఖర్, జయప్రసాద్, రామకృష్ణ,రమేష్ గౌడ్,బాలమణి,పూర్ణ చందర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు జన్మదిన వేడుకలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ దామోదర్ గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ వేల్పూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువ కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సారెడ్డి, తలారి జాన్ ఆత్మరామ్ ,రమణ, బుట్టి మధు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# జీఎస్టీ వివాదం పై కాంగ్రెస్ నేతల క్లారిటీ



**సూర్య వేల్పూర్**

బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి ఆరెంజ్ ట్రావెల్స్ అధినేతగా ప్రజానేతగా జనాల్లో ఉండి బస్సులపై జిఎస్టి చెల్లించలేదని ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ జనరల్ ఆఫ్ ఇంటెలిజెన్స్ అధికారులు ఆయన అరెస్ట్ చేసిన విషయంపై నిజానిజాలను వేల్పూర్ మండల కాంగ్రెస్ నాయకుడు జాగిరియాల చరణ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసారెడ్డి వివరించారు.ముత్యాల సునీల్ రెడ్డి ప్రజల మనిషిగా ప్రజల్లో ఒక్కడే తన సొంత వ్యాపారులోనూ రాజకీయ పరంగాను చాలా నిక్కచ్చిగా వ్యవహరించే మనిషిగా పేరుందని అన్నారు. ఇక జీఎస్టీ విషయానికి వస్తే బస్సులపై ఐదు శాతం జీఎస్టీ కడుతున్నప్పటికీ జీఎస్టీ అధికారులు దానిని 12 శాతం పెంచి 24 కోట్ల అదనంగా చెల్లించాలని ఒత్తిడి రావడంతో అధికారులు ఇచ్చిన నోటీసులకు విచారణకు సిద్ధమయ్యాడని అన్నారు. ప్రజా నేతగా ప్రజల్లో గుడి కట్టుకున్న ఆయన తప్పుడు నిర్ణయాలు తీసుకున్నాడని కొన్ని పార్టీలు అవహేళన చేసినప్పటికీ ఒక జవాబు దారి తనాన్ని ప్రదర్శించి అధికారులకు సహకరిస్తున్నాడు అనేది వాస్తవమైన విషయమని అన్నారు. ఈ విషయంపై కొన్ని పార్టీలు కావాలనే ముత్యాల సునీల్ రెడ్డి పై అవహేళన మాట్లాడుతూ భుజాలు ఎగరేస్తున్నారని నిజా నిజాలు తొందరగానే బయటకు వస్తాయని అన్నారు. ఎన్నో కష్టాలను అధిగమించి నిత్యం ప్రజా సేవలో ఉంటున్న ఆయన వ్యాపార విషయంలో ఎప్పుడు కూడా తప్పుడు నిర్ణయాలు తీసుకోలేదని అన్నారు. ఈ విషయంపై సునీల్ రెడ్డిని కోర్టుకు తీసుళ్లగా కోర్టు సరైన ఆధారాలు లేవని ఈయనపై కేసు చట్టానికి విరుద్ధంగా ఉందని అభిప్రాయపడుతూ ఈ కేసును కోట్టి వేసింది చేసింది. మరో రెండు రోజుల్లో జీఎస్టీ వ్యవహారంపై అన్ని విషయాలు బయటకు వస్తాయని ఇది సునీల్ రెడ్డి పై శునకానందం పొందిన వ్యక్తులకు చెంపపెట్టు అని అన్నారు.కేవలం అధికారులు పెంచిన జీఎస్టీని చెల్లించే విషయంపై అరెస్టు చేశారనేది వాస్తవమే అయినా తప్పనిసరిగా ఈ విషయంపై ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉందని అన్నారు. కొంతమంది నాయకులు ఈ విషయంపై చంకలు గుద్దుకుంటున్నారని త్వరలో నిజానిజాలు బయటకు వస్తే తలకు కిందకు దించు చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ధ్వజమెత్తారు. కొంతమంది నాయకులు జీఎస్టీ పై అవగాహన లేకుండా సునీల్ రెడ్డి పై బురద జల్లుతున్నారని అన్నారు. వ్యాపారం వేరు రాజకీయం వేరు అనే విషయాన్ని విమర్శించిన వారు తెలుసుకోవాలని మండిపడ్డారు. రాజకీయాల్లో ఉండి ప్రజానేతగా అధికారులకు సహకరించడం అలాగే చట్టానికి లోబడి ఉండటం అనేది ఇతర పార్టీలకు మింగుడు పడటం లేదని దుయ్యబట్టారు.

## జీ రామ్ జీ చట్టాన్ని రద్దుచేసి 2005 పాత చట్టాన్ని కొనసాగించాలని ధనా ఖుర్దు గ్రామ సభ తీర్మాణం

**సూర్య మోపాల్**



కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసు కోవచ్చు జి రామ్ జీ చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ 2005 చట్టాన్ని కొనసాగించాలని మోపాల్ మండలం తానా కుర్దు (తాడేం) గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది.బుధవారం రోజున తానా కూర్దు (తాడేం) గ్రామసభ సర్పంచ్ కూచనపల్లి జలంధర్ రెడ్డి అధ్యక్షణ నిర్వహించడమైనది. ఈ సభలో గ్రామ సమస్యలు చర్చించడంతో పాటు వేల్పూర్ భూమయ్య ప్రవేశపెట్టిన ఉపాధి కూలీలకు నష్టదాయకమైన జి రామ్ జీ చట్టాన్ని రద్దుపరిచి పాత చట్టాన్ని 2005 కొనసాగించాలని ప్రతిపాదనను సభ చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించడమైనది. ఈ సభలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ూా మృదుల,పాలక వర్గం, సిబ్బంది పాల్గొన్నారు. ఇంకా ఈ సభలో పలు అభివృద్ధి పనులను చర్చించి ఆమోదించడమైనది అని కార్యదర్శి ూా మృదుల తెలియజేశారు. ఈ సభలో కారోబార్ + అరుణ్, ఉపసర్పంచ్ కంజర కిరణ్, సభ్యులు ,అంగలి సుజాత,తిరుపతి పూజ,లక్క గంగారం, బుయ్య రవి లతోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ గోపిశెట్టి రాంబాబు కి సన్మానం

**సూర్య మోపాల్**



తెలంగాణ విశ్వవిద్యాలయంలో కామర్స్ విభాగం ప్రొఫెసర్ గోపిశెట్టి రాంబాబు బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతలు స్వీకరించరు వైస్ ఛాన్సర్ ప్రొ టి యాదగిరిరావు ఆదేశాల మేరకు రిజిస్టర్ ప్రొ ఎం యాదగిరి నియామకపు ఉత్తర్వులు అందించిన సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ (అటుట్) తరపున ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించినారు.ఈ సందర్భంగా ఆచార్య గోపి శెట్టి రాంబాబు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ ఉత్తర్వులు అందించిన వైస్ ఛాన్సర్ మరియు రిజిస్ట్రార్ లకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ నాతోటి సీనియర్ ఆచార్యులు అధ్యాపకులు కాంట్రాక్ట్ అధ్యాపకులు నాన్ టీచింగ్ సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుకుంటూ మీ అందరి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అప్పుడే ఈ ప్రిన్సిపాల్ బాధ్యత ను ఒడిదొడుకులు లేకుండా నిర్వహిస్తానని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రిన్సిపాల్ గా గోపిశెట్టి రాంబాబు బాధ్యత స్వీకరించడం చాలా ఆనందాన్ని కలిగించిందని సీనియర్ ఆచార్యులైన వీరితో కలిసి ఈ బాధ్యతను సముష్టిగా కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంట చంద్రశేఖర్. పరీక్షల నియంత్రణ అధికారి కే. సంపత్ కుమార్. యు జి సి డైరెక్టర్ ఆంజనేయులు. ఆర్ట్స్ డీన్. కే లావణ్య. ఆచార్య అపర్ణ. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ ఆరతి. భ్రమరాంబిక. వాణి. నందిని. శాంతాబాయి. కైసర్ మహమ్మద్. అపర్ణ. అతి సుల్తాన్ గోరి. మహమ్మద్ అబ్దుల్ ఖవి. మహమ్మద్ జమీల్ అహ్మద్.సాయిలు. మూస ఖురేషి. వివిధ విభాగాల అధిపతులు. కాంట్రాక్ట్ అధ్యాపకులు. ఔట్సోర్సింగ్ సిబ్బంది, అసోసియేషన్ సంఘాలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

**సూర్య రెంజిల్**



రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడా పోటీలకు తాడిబిలోలి పాఠశాలకు చెందిన విద్యార్థి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రేఖ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లాస్థాయి పోటీలలో జాదవ్ వెంకటేష్ అండర్ 14 నెట్ బాల్ లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈనెల 16, 17 తేదీల్లో ఖమ్మంలో జరిగే పోటీలలో పాల్గొంటారని, విద్యార్థికి పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఈటి కుమార్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## వెల్నెస్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**సూర్య రెంజిల్**



నిజామాబాద్ వెల్నెస్ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ అన్నారు. రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలోని రైతు వేదికలో నిజామాబాద్ వెల్నెస్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సర్పంచ్ లచ్చావార్ సుహాసిని నితిన్, వెల్నెస్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ అసద్ పటేల్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మంచి ఆలోచనతో మారుమూల ప్రాంతమైన సాటాపూర్ లో వెల్నెస్ హాస్పిటల్ వారు ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేయడం అందరి అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.ప్రజలు వైద్య పరీక్షలతో పాటు బిపి, షుగర్, దీర్ఘకాలిక వ్యాధులకు రక్త పరీక్షలు జరిపి, ఉచిత మందులు అందజేశారు. 250 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు అందించడం జరిగిందన్నారు.జర్నలిస్టులకు ఉచిత కార్డు అందజేస్తామని, కుటుంబాలకు ఉచితంగా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో పలు గ్రామాల్లో కూడా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడానికి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు పూజ, స్పందన, కందకుర్తి సర్పంచ్, గయాసోద్దీన్, అంబేద్కర్ నగర్ సర్పంచ్ మాధవ్, మాజీ సర్పంచ్ జావిదోద్దీన్, ఉప సర్పంచ్ లు ఎకార్ పాషా, అఫ్జల్ ఖాన్, నాయకులు హాజీ ఖాన్, లచ్చావార్ నితిన్, ఎంఎల్ రాజు, సాయిలు,పోచయ్య, కంఠం గంగారాం, ముదాసిర్, శబ్బు, ముజ్జు, ప్రజలు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేస్తే తాటతీస్తాం

### - కంచర్ల సర్పంచ్

**సూర్య- బిక్కనూర్**



మండలంలో ఇప్పటికే కెమికల్ కంపెనీల వల్ల భూగర్భ జలాలు కలుషితమై, చెరువులలో చేపలు చనిపోతున్నాయని, తీవ్ర అనారోగ్య పాలవుతున్నారని, మరోసారి మండలంలో ఫార్మా కంపెనీల ఏర్పాటుకు ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకునేది లేదని, మండలంలోని కంచర్ల గ్రామ సర్పంచ్ అరుణ స్వామి యాదవ్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్ర శివారులో కెమికల్ ఫ్యాక్టరీ ప్రజాభిప్రాయ సేకరణకు నిరసనగా మండల బందులో భాగంగా కంచర్ల గ్రామంలో బందు సంపూర్ణంగా జరిగిందని, పాఠశాలలు స్వచ్ఛందంగా మూసివేశారని వారు చెప్పారు. బందుకు సహకరించిన వ్యాపారులకు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆస రమేష్, వార్డ్ సభ్యులు పోలు నరేందర్, మట్టే రజనీకాంత్, కర్రోల సిద్దారములు,కాంగ్రెస్ కార్యకర్తలు గొల్ల మహేందర్,పెంటల నర్సాగౌడ్,గ్రామస్తులు మెరుగు రవి,మట్టె మహిపాల్ తదితరులు పాల్గొన్నారు

## నాగిరెడ్డిపేట మండల నూతన వడ్డెర సంఘం ఏర్పాటు

### - మండల అధ్యక్షులు వడ్డే రాజు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండలం వడ్డెర సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని వడ్డెర సంఘం సభ్యులు తెలిపారు.మండలం వడ్డెర సంఘం అధ్యక్షులుగా వడ్డెర రాజు,ఉపాధ్యక్షులుగా వడ్డెర వెంకట్,మండల సలహాదారులుగా ఇరుగదొడ్ల రాజు,కార్యదర్శిగా ధారంగుల సాయిలు,కోశాధికారిగా ఒల్లెపు రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వడ్డెర సంఘం సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్నపూర్ సర్పంచ్ సంపంగి నాగయ్య, కొట్టాల రాంపూర్ మాజీ సర్పంచ్ కిషన్,ఆయా గ్రామాల వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## దుపల్లి వైకుంఠధామం లో పరిశుభ్రత

**సూర్య రెంజిల్**



వైకుంఠధామం లో పరిశుభ్రతను చేపట్టినట్లు సర్పంచ్ ధనూరి నర్సవ్వ అబ్బయ్య తెలిపారు. మండలంలోని దూపల్లి లోని వైకుంఠ ధామంలో పిచ్చి మొక్కల తొలగింపు పరిశుభ్రతను చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. గత రెండు మూడు సంవత్సరాల నుండి వైకుంఠధామం లో చేసే కార్యక్రమాలకు ఇబ్బంది కరంగా ఉండడంతో, పిచ్చి మొక్కలు, పరిశుభ్రత లేకపోవడంతో వాటిని ట్రాక్టర్ ద్వారా చదును చేయించి, పిచ్చి మొక్కలను, గడ్డిని తొలగించినట్లు పేర్కొన్నారు. వైకుంఠధామంలో చేపట్టిన టువంటి పనులను ఎంపీ ఓ రఫీ అహ్మద్ పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి షేక్ సలాం, వార్డ్ సభ్యుడు అజయ్ ఉన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచుల సమావేశం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో బాల్ కిషన్ తెలిపారు. అనంతరం సర్పంచ్ గా గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ కొన్ని విధి విధానాలను సర్పంచ్లకు తెలియపరిచారు. అదేవిధంగా తాసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అధికారులకు చేరవేసినట్లయితే సమస్య పరిష్కారానికి ముందుంటామని అన్నారు. అనంతరం గెలుపొందిన సర్పంచ్ లకు అందరికీ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి సమావేశానికి పంచాయతీ కార్యదర్శులు కూడా హాజరయ్యారు. అలాగే మండల అభివృద్ధి అధికారుల సిబ్బంది తహసిల్దార్ శ్రీకాంత్ ఎంపిడిఓ బాలకిషన్ ఎంపీ ఓ సాయిలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వన్యప్రాణుల గణనపై " శిక్షణ " కార్యక్రమం

**సూర్య కామారెడ్డి టౌన్**

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి వృక్షశాస్త్ర మరియు అటవీ శాఖ విద్యార్థులకు, కామారెడ్డి డివిజన్ అటవీ శాఖ,వన్యప్రాణుల గణన పై శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారుఅబశ్రీశ్రీ. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ . విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇది విద్యార్థులకు ఒక మంచి అవకాశం అని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అటవీ శాఖ డీఎఫ్ఓ రామకృష్ణారావు మాట్లాడుతూ ఈ గణన ప్రతి నాలుగు సంవత్సరంలకు ఒకసారి చేపడతారని, ఇది విద్యార్థులకు భవిష్యత్తులో ఉపయోగకరంగా



ఉంటుందని తెలియజేశారు. కామారెడ్డి ఎఫ్ఆర్ఓ,శ్రీ రమేష్ మాచారెడ్డి ఎఫ్ఆర్వో,రిసోర్స్ పర్సన్ శంకర్ (హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీఅబశ్రీశ్రీ )ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు పులులు మరియు వన్యప్రాణుల గణనపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాటి పాదముద్రలు, కదలికలు, విసర్జిత పదార్థాలు మొదలైన వాటిని గుర్తించడం ద్వారా వాటిఅబశ్రీశ్రీ గణనను నిర్వహించుటకుగాను శిక్షణ ఇవ్వడం జరిగింది. విద్యార్థుల ద్వారా జరుపబడే ఈ గణన కామారెడ్డి జిల్లా అటవీ ప్రాంతంలో చేపట్టడం జరుగుతుంది. బీట్ ఆఫీసర్స్ మరియు సెక్షన్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులను టీములుగా విభజించి తేదీ 19 నుండి ఈనెల నుండి 25 వరకు ఈ గణన నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ టి.దినకర్ చిన్న, అధ్యాపకులు మరియు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్పి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో అట్టాసంగా ప్రారంభమైన క్రికెట్ పోటీలు

**సూర్య ఇందూర్**

నిజామాబాదు నగరానికి చెందిన ఆర్పీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం నడిపల్లి సీఎంసీ మైదానంలో డిచ్పల్లి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి..నాలుగు రోజుల పాటు జరిగే ఈ క్రికెట్ పోటీలను ఆర్పీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్ లాంచనంగా ప్రారంబించారు.క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన జెర్సీలను ఈ సందర్భంగా విడుదల చేశారు. అనంతరం డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాకారులు



క్రీడాస్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని సూచించారు.క్రీడలతో మానసిక శారీరక దృడత్వం కలుగుతుందన్నారు.యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా క్రీడల ద్వారా మానసిక శారీరక దృడత్వాన్ని పెంపొందించు కోవాలనే సంకల్పంతో క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. డిచ్పల్లి మండలంలోని వివిధ గ్రామాలతో పాటు తెలంగాణ యూనివర్సిటీ,ఏడవ పోలీస్ బెటాలియన్ లకు చెందిన 16 జట్లు ఈ క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్నాయన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రమిఖ వ్యాపారవేత్త గాదె కృష్ణ, క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ చైర్మెన్ బి.వినోద్,టోర్నీ ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతల గంగాదాస్ ,ప్రముఖ వైద్యులు దీపక్ రాథోడ్, జమాల్పూర్ రాజశేఖర్, ఆర్ అండ్ బి విశ్రాంత ఈఈ శ్రీమన్నారాయణ,నడిపల్లి తాండా సర్పంచ్ పవార్ శాంతిలాల్,ఉప సర్పంచ్ గణేష్, టోర్నీ నిర్వాహకులు జె.నరేష్ ,సాజిద్ ,మెరుగు నాగరాజు,మధుసూధన్,వినయ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాణాలైనా అర్పిస్తాం.. ఫార్మా కంపెనీ తరిమేస్తాం

**-కంపెనీకి వ్యతిరేకంగా ఏకమైన సబ్బండ వర్గాల వారు**

**సూర్య- బిక్కనూర్**




తమ ప్రాణాలైనా అర్పిస్తాం కానీ భవిష్యత్ తరాల కోసం ఫార్మా కంపెనీలను మండలంలో అడుగుపెట్టనీయమని, మండల ప్రజలు ముక్తకంఠంతో చెప్పారు. మండల కేంద్ర శివారులో నూతనంగా ఏర్పాటు చేయ తలపెట్టిన ఫ్యూజాన్ హెల్త్ కేర్ ఫార్మా కంపెనీ పేరుతో కొత్త కంపెనీ ఏర్పాటు చేసేందుకు బుధవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో వేలాదిగా తరలివచ్చిన మండల ప్రజా ప్రతినిధులు, న్యాయవాదులు, మేధావులు, యువజన సంఘాల నాయకులు, రైతులు తమ పచ్చని పొలాలను నాశనం చేస్తూ, ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న ఫార్మా కంపెనీని ఏర్పాటు చెయ్యనీయమని ప్రజాభిప్రాయ సేకరణలో వేలాదిగా సంతకాలు చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అభిప్రాయాలను ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తానని, ప్రజల ఇష్టం లేనిది కంపెనీ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వమని మండల వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి లక్ష్మనారాయణ ఉన్నారు. ఉదయం నుండి మండల కేంద్రం నుండే కాకుండా మండలంలోని పలు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి రావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఏఎస్పి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో డి.ఎస్.పి, ఏడుగురు సీఐలు, 200 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగింది.

## స్నేహితుని స్మారకార్థం క్రికెట్ టోర్నీ నిర్వాహణ

**సూర్యబీర్కూర్**



స్నేహితుని స్మారకార్థం క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలియజేశారు. బీర్కూర్ గ్రామానికి చెందిన ప్రదీప్ ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాధములో మరణిం చడంతో ఆయన స్మారకార్థంగా క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ టోర్నీకి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ధర్మతేజ హాజరై మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి టోర్నీని ప్రారంభించారు. సర్పంచ్ ధర్మ తేజ మాట్లాడుతూ ఆటలలో గెలుపోటములు సహజమని అందరూ సోదర భావంతో టోర్నమెంటును విజయవంతం చేయాలని ప్రథమ బహుమతికి 21 వేల రూపాయలు, ద్వితీయ బహుమతికి 11 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరమేష్, మాజీ ఎంపీటీసీ సందీప్, నాయకులు శశికాంత్, సంతోష్, రఘు, రమేష్, శివ, టోర్నీ నిర్వాహకులు కృష్ణ,ప్రవీణ్, తరుణ్ తదితరులు ఉన్నారు.

## బిక్కనూర్ బంద్ సంపూర్ణం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో నూతనంగా నిర్మించ తలపెట్టిన ఫ్యూజన్స్_మికల్ ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయొద్దంటూ ప్రజా సంఘాల నాయకులు, అఖిలపక్ష నాయకులు, బిక్కనూర్ యువత ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని బస్వాపూర్, కాచాపూర్, పెద్ద మల్లారెడ్డి, కంచర్ల గ్రామాలలో వ్యాపారస్తులు స్వచ్ఛందంగా తమ వ్యాపార సంస్థలను మూసివేసి బందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకులు తెరచి ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాలలను ఉపాధ్యాయులకు చెప్పి బందు చేయించారు. అనంతరం స్థానిక సిద్ధిరామేశ్వర్ కమాన్ నుండి పెద్ద సంఖ్యలో అఖిలపక్ష నాయకులు, బిక్కనూర్ యువత ర్యాలీగా ప్రజాభిప్రాయ సేకరణ స్థలానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాలకవర్గ సభ్యులు, న్యాయవాదులు, మేధావులు, రైతులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ బందుకు సహకరించిన వ్యాపారస్తులకు కృతజ్ఞతలు తెలిపారు

## ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీ లక్ష్మనరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కార్యక్రమానికి కామారెడ్డి వాస్తవ్యులు ఆనంద్ఉచంద్రకళ దంపతులు బుధవారం రూ.11,111 విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించినందుకు ఆలయ కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దాతల కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మనరసింహ స్వామి వారి ఆశీస్సులు కలగాలని ఆలయ అర్చకులు ప్రార్థించారు.

## విద్యార్థులకు ఉన్ని దుస్తులు పంపిణీ

**సూర్య బాల్కొండ**



బాల్కొండ లోని ఉర్దూ పాఠశాలలో బుధవారం ఉప సర్పంచ్ గాండ్ల రాజేందర్, జమాత్ ఇస్లామే హింద్ నిజామాబాద్ శాఖ ఇన్చార్జి మొయినుద్దీన్ చేతుల మీదుగా చలికి రక్షణగా ఉండే ఉన్ని దుస్తువులు పంపిణీ చేశారు. డ్రాప్ అవుట్ విద్యార్థులను కూడా పాఠశాలలో చేర్పించి, అందరూ విద్యలో రాణించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ఫాజిల్, జమాత్ ఇస్లామే హింద్ బాల్కొండ మండల ఇంచార్జ్ ఏక్ బాల్, ఖలీద్, మర్కస్ కమిటీ కార్యదర్శి మొహమ్మద్ అక్బర్, మొహమ్మద్ యునుస్, సయ్యద్ రియాజ్ అలీ, ఖాసీం, సయ్యద్ శంషుద్దీన్, ఉపాధ్యాయులు రుక్యాబేగం, వసీం భాను, విద్యార్థులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి 60-వేల సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన... పిసిసి జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి.

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం రోజున గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారి నివాసంలో బిక్నూర్ మండలం పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన భూపతి సత్తయ్య కుటుంబానికి టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి 60,000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో, పిడుగు మమత శ్రీకాంత్ సాయిబాబా,బండారి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## 10 శాతం భూమిని అధికారులు సేకరించాలి

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రంలోని ఏర్పాటు చేయబడ్డ ఏడు వెంచర్లలో 10 శాతం ప్రభుత్వ భూమిని వెంటనే అధికారులు ఆధీనంలోకి తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్ కోరుతూ మండల అధికారులకు బుధవారం వినతిపత్రం సమర్పించడం జరిగింది. నూతనంగా ప్రభుత్వ కార్యాలయాలు నిర్మిద్దాం అంటే భూమి లేదని ఇప్పటివరకు కాలయాపన చేసిన, అధికారులు దాదాపు మూడు కోట్ల విలువగల ఈ ప్రభుత్వ భూమిని ఆధీనంలోకి తీసుకుంటే అన్ని కార్యాలయాలు నిర్మించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు నవీన్, నరసయ్య, గంగాధర్, సాగర్, ముఖిత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై గిరిజన బాలుర కు అవగాహన

**- సిఐ**

**సూర్య కామారెడ్డి**



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో పట్టణ సీఐ నరహరి ఆధ్వర్యంలో బుధవారం రోజున రోడ్డు భద్రతపై మరియు ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది మరియు రోడ్డు భద్రత నియమాలు పాటించే విధంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది . కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ ట్రాఫిక్ సిబ్బంది గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన సీఎం

## - ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్
## - మాల్తుమ్మెద పాఠశాలలో విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, నాగిరెడ్డిపేట్**

తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా బ్రస్టు పట్టించారని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ విమర్శించారు. బుధవారం మండలంలోని మాల్తుమ్మెద గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వికటించి అస్వస్థతకు గురైన విద్యార్థులను ఆయన పాఠశాలకు వెళ్లి పరామర్శించారు. పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థులు అస్వస్థతకు గురైన కారణాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో పాఠశాల విద్యార్థుల త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన మంచినీటి సంపును పరిశీలించారు నీటి సంపులో చెత్త చెదారం తో పాటు, కప్పలు, పురుగులు నిండి ఉన్నాయని సంపులోని నీటి కలుషితం కారణంగానే విద్యార్థులు అస్వస్థత గురయ్యారని ఆరోపించారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవితో పాటు విద్యాశాఖ పదవిని కూడా తన దగ్గరనే పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా విద్యా వ్యవస్థను పూర్తిగా బ్రస్టు పట్టించాడని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థుల మీద శ్రద్ధ లేదు వ్యవసాయ రైతులపై శ్రద్ధ లేదని, అన్నారు. ఇప్పటివరకు నిరుపేదలు చదువుతున్న సంక్షేమ హాస్టల్లు, పాఠశాలలను పరిశీలించిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫుట్బాల్ ఆడేందుకు డబ్బులు ఉంటాయి, ఢిల్లీకి వెళ్లేందుకు డబ్బులు ఉంటాయి కానీ విద్యార్థుల మధ్యాహ్నం భోజనం బిల్లులు చెల్లించేందుకు డబ్బులు ఉండవా అని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మాల్ తుమ్మెద గ్రామంలో మధ్యాహ్న భోజనం వికటించి అస్వస్థతకు గురైన విద్యార్థులను ఆదుకోవాలని విద్యార్థులకు కావలసిన సదుపాయాలను వెంటనే సమకూర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారికి ఫోన్ చేసి మాల్ తుమ్మెద బాలుర ప్రాథమిక పాఠశాలలో తాను చూసిన దుర్భర పరిస్థితిలను వివరించి వెంటనే చర్యలు తీసుకొని మళ్ళీ ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. వెంటనే పాఠశాలను సందర్శించి మరమ్మత్తులు మరియు అక్కడ విద్యను బోధించడానికి టీచర్లను నియమించాలని కోరారు.అదేవిధంగా అక్కడ పిల్లల అవసరాలు నిమిత్తం వెంటనే ట్యాంకు మరమ్మత్తులను చేపిస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య,నాయకులు దుర్గారెడ్డి, సాయిబాబా,నాయి కోటి మల్లేశం,పుప్పాల నారాయణ,బిట్ల మురళి, పడమటి దుర్గేష్ తదితరులు ఉన్నారు.

# నాకు బతకాలని ఉంది అమ్మ

## - బోన్ కాన్సర్‌తో పోరాడుతున్న మాధురి - సహాయం చేయాలని తల్లి వేడుకలు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం అమీనాపూర్ గ్రామానికి చెందిన ఈరవేణి భూపతి లతా దంపతుల కూతురు ఈరవేణి మాధురి బోన్ క్యాన్సర్ తో పోరాడుతుంది. మాధురికి బోన్ క్యాన్సర్ అని తెలియడంతో తల్లి ఒక్కసారిగా గుండెల అవిశేల రోదించింది. వారికి ఉంటా ఆర్థిక పరిస్థితులు బట్టి హైదరాబాదులోని బసవతారకం ఆసుపత్రిలో చికిత్సను క చేయిస్తూ తన బిడ్డను బతికించుకోవడానికి తల్లి అన్ని ప్రయత్నాలు చేస్తుంది. దీనికి తోడు అమ్మాయికి వైద్యం కొరకు డబ్బులు కావాలని తెలుపగా తల్లి ఎవరికి చెప్పుకోవాలో వేదనకు గురయింది .దాతలు ఎవరైనా పెద్ద మనసుతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేసినట్లయితే నా బిడ్డను బతికించుకోవడానికి ప్రయత్నం చేసుకుంటానని వేడుకుంటుంది. మాధురి కుటుంబం రోజువారి కూలి చేసుకుని బతుకుతున్న కుటుంబంలో దేవుడు ఒక్కసారిగా గుదిబండను మోపాడు. క్యాన్సర్ తో బాధపడుతున్న తన కూతురు తన తల్లితో మాట్లాడిన మాటలు అందరిని కంటతడి పెట్టే విధంగా ఉన్నాయి. నన్ను బతికించండి అమ్మ నాకు బతకాలని ఉంది అమ్మ... అంటూ వేదనతో మాధురి తన తల్లితో అనడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తుంది. అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు కండ్ల ముందే ఆసుపత్రిలో మంచాన పడి ఉండటం తల్లికి తీవ్ర ఆవేదనను మిగిల్చాయి. దాతలు ఎవరైనా తోచినంత సహాయం చేయాలని తన బిడ్డను బతికించుకుంటానని తన తల్లి రోదన ఎవరికి చెప్పుకోలేనిది. ఎవరైనా దాతలు ఉంటే 7842 2563 52 ఫోన్ పే ద్వారా అందించినట్లయితే చికిత్సకు ఉపయోగపడుతుందని తన తల్లి ఆవేదన వ్యక్తం చేస్తూ సహాయం అందించాలని కోరుకుంటుంది.




## మాల్తుమ్మెద పాఠశాలలో ఆర్డీవో విచారణ

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద బాలురు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి విచారణ జరిపారు. పాఠశాలలో మంగళవారం మధ్యాహ్నం భోజనం వికటించి 8 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరిన ఘటనపై ఆర్డీవో విద్యార్థుల తల్లిదండ్రులతో, గ్రామస్తులతో విచారణ జరిపారు. అస్వస్థకు గురై చికిత్స పొంది కోలుకొని పాఠశాలకు వచ్చిన విద్యార్థులతో ఆయన మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. పాఠశాలలో పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు వంట చేస్తున్న నీరు కలుషితమవుతున్నాయని స్థానికులు తెలిపారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీని మార్చాలని గ్రామస్తులు ఆర్డీవోను కోరారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆయన మధ్యన భోజన ఏజెన్సీ నిర్వాహకులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, గ్రామ సర్పంచ్ సాయిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తులసి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రూప్-3 ఫలితాల్లో విజయం సాధించిన ఎల్లారెడ్డి వాసి

### - ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసిన
### - మాజీ జెడ్పిటిసి గజాజుద్దీన్

**సూర్య ఎల్లారెడ్డి**



గ్రూప్ఉ3 పరీక్షల్లో ఇటీవల ఉత్తీర్ణత సాధించి ఎస్సీ డెవలప్‌మెంట్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా హైదరాబాద్ సెక్రటేరియట్‌లో ఉద్యోగం పొందిన ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన మహమ్మద్ ఖాలెద్ (తండ్రి: మహమ్మద్ ఖమురుద్దీన్ – పండ్ల వ్యాపారం)ను ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మహమ్మద్ ఖాలెద్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం యువతకు ఆదర్శమని కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఇలాంటి విజయాలు మైనారిటీ యువతకు మరింత ప్రేరణనిస్తాయని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు గాయాజొద్దీన్, వైస్ ప్రెసిడెంట్లు ముక్రమ్ అలీ, సయ్యద్ మీర్, ముబీన్, క్యాషియర్ హైమద్, జాయింట్ సెక్రటరీ హైమద్ పాషా పాల్గొన్నారు. అలాగే కమిటీ సభ్యులు సాధిక్, మహమ్మద్ నయీమ్, మక్సూద్, జాహీర్, అంజత్, సమీర్, తదితరులు హాజరై తమ శుభాకాంక్షలు తెలిపారు.

## టెక్రియాల్ యూత్ సభ్యులకు వాలీబాల్ కిట్ అందజేసిన టిపిసిసి జనరల్ సైట్రరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్.**

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో 13 వ వార్డ్ టెక్రియాల్ లో యువకులకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వాలీబాల్ కిట్ అందజేశారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని అన్నారు. నిత్యం క్రీడల్లో పాల్గొనటం వల్ల శారీరకంగా దేహదారుద్యం పెరుగుతుందని తెలిపారు.




## సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ

**సూర్య- భిక్కనూరు**



పట్టణ సర్పంచ్ కుటుంబ సభ్యులను పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీలు బుధవారం పరామర్శించారు. ఈనెల ఒకటవ తేదీన సర్పంచ్ అల్లుడు నరేష్ జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని సర్పంచ్ రేఖా సుదర్శన్ కుటుంబ సభ్యులను వారు పరామర్శించి ఓదార్చారు. నరేష్ మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, మాజీ ఎంపీపీ గాలిరెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, ఆలయనిర్మాణ అధ్యక్షుడు లింబాద్రి, పార్టీ పట్టణ దయాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఉపాధి పనులు

### - ఎంపీడీవో నరేష్

**సూర్యలింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్లకు ఉపాది హామీ ద్వారా 90 రోజుల పని కల్పించాలని ఎంపీడీవో నరేష్ పంచాయతీ కార్యదర్శులకు,ఉపాధి హామీ క్షత్ర సహాయకులకు సూచించారు.ఆయన బుధవారం లింగంపేట్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు,ఉపాదిహామీ క్షత్ర సహాయకులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలలో కొత్త నర్సరీలకు ప్రదేశాలను ఏర్పాటు చేసుకుని మట్టిని తెప్పించుకొని బ్యాగులను సిద్ధం చేసుకోవాలని క్షత్ర సహాయకులకు ఆదేశించారు.ప్రతికూలికి వందరోజుల పని కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్దెంట్ పవన్,ఏపీవో నరేందర్, టిఏలు పాల్గొన్నారు.

## కేజీబీవీని ఆకస్మిక తనిఖీ చేసిన డీఈఓ

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం డీఈవో అశోక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ అమలుపై విద్యార్థులను అడిగి తెలుపుకున్నారు. వంటరూంతో పాటు స్టోర్ రూంను పరిశీలించారు. విద్యార్థులను చదివించారు.అలాగే పాఠశాలలో జరుగుతున్న గ్రాండ్ టెస్ట్ పరీక్షలను పరిశీలించారు.ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి స్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అలరించిన ఇంద్రజాల ప్రదర్శన

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలోని న్యూ ఇండియా హైస్కూల్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఇంద్రజాల ప్రదర్శన విద్యార్థిని,విద్యార్థులను ఎంతగానో అలరించింది. ఇంద్రజా లకుడు మహమ్మద్ జబ్బర్ చేసిన వివిధ రకాల ప్రదర్శనలను విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ సయ్యద్ శంషొద్దీన్, ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తాం

### - సర్పంచ్ ధర్మతేజ

**సూర్య,బీర్కూర్**



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని సర్పంచ్ ధర్మతేజ తెలిపారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులకు బుధవారం ముగ్గు వేశారు.ధర్మతేజ మాట్లాడుతూ సొంత స్థలం ఉండి నిరుపేదలైన కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేస్తామని, గ్రామంలో ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఇండ్లు మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. నిరుపేదలకు పథకాలు అమలు చేయడమే తన ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఆయన వెంట వార్డు మెంబర్లు రఘు, నవీన్ నాయకులు దుంపల రాజు, శంషుద్దీన్, రఫీ తదితరులు ఉన్నారు.

# టేక్రియాల్లో ఘనంగా ఎన్ఎస్ఎస్ "శీతాకాల శిబిరం"

**సూర్య కామారెడ్డి టౌన్.**

టేక్రియాల్ గ్రామంలో నిర్వహించబడుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళల విభాగం ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం బుధవారం నాటికి ఆరవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు లీగల్ సెల్ ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.లీగల్ సెల్ నుండి విచ్చేసిన రాణి, హేమ, విజయ్ కుమార్ వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగించారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లు, భద్రతా



చర్యలపై వారు  అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే దాడులను అరికట్టడానికి ఉన్న కఠినమైన చట్టాల గురించి వివరించారు. లైంగిక వేధింపులకు గురైనప్పుడు మౌనంగా ఉండకుండా, చట్టపరంగా ఎలా స్పందించాలో సూచించారు.ఆపద సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీసుల సహాయం పొందే విధానాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామంలోని వీధులను శుభ్రం చేస్తూ, పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రామ్ డాక్టర్ బి. శారద, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది, వాలంటీర్లు  పాల్గొన్నారు.

## గ్రంథాలయ రికార్డులను తనిఖీ చేసిన గ్రంధాలయ చైర్మన్

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలోని గ్రంథలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను జిల్లా గ్రంధాలయాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి పరిశీలించారు. బుధవారం గ్రంథలయంలోని రికార్డులను పరిశీలించి, ప్రజలకు, విద్యార్థులకు, పాఠకులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని చైర్మన్ సూచించారు. త్రాగునీటి సమస్య ఉందని తెలపడంతో, స్థానికులతో కలిసి సమావేశాన్ని నిర్వహించి బోరు వేయించడానికి దాత ముందుకు రావడం హర్షనీయమని చైర్మన్ అన్నారు.గ్రంధాలయ అభివృద్ధికి గ్రామస్తులు తోడ్పాటును అందించాలన్నారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, డైరెక్టర్ కుర్మ శీను, షబ్బీర్, శీను, గవస్కర్, గ్రంధాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సీపీఐ  శత జయంతి సందర్భంగా చలో ఖమ్మం విజయవంతం చేయండి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




భారత కమ్యూనిస్టు పార్టీ కామారెడ్డి జిల్లా కామారెడ్డి మండలం కేంద్రంలో 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల సందర్భంగా రామారెడ్డి మండలం కేంద్రంలో జండావిష్కరణ. సిపిఐ రామారెడ్డి కార్యదర్శి హైదర్. అనంతరం ఈ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా. సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్ మాట్లాడుతూ వంద సంవత్సరాల సందర్భంగా చలో ఖమ్మం18 తేదీ జనవరి.2026 రోజున.5. లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన అన్నారు ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నిత్యవసర ధరలు బ్యాంకింగ్ ఎల్ఐసి ఇతర ప్రభుత్వ రంగాలను రైతు చట్టాలను అంబానా ఆదాని కార్పోట్ శక్తులకు అప్పజెప్పడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజు జిల్లా నాయకులు దేవయ్య ఈశ్వర్ హైదర్ లక్ష్మ శుక్రు బాయ్ రాజా మమ్మద్. షేక్ మదర్. హర్షత్ నర్సింలు. బడే మియా. నరసింహుల శంకర్ . రాజమణి ఈ కార్యక్రమంలో 60 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ లో రవాణా శాఖ రహదారి భద్రత స్టాల్ ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం విద్యానికేతన్ పాఠశా లలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్ర మంలో పలు వినూత్న సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించగా, వాటిలో రహదారి భద్రతపై రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.జిల్లా రవాణా శాఖతో పాటు SPR స్కూల్ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసిన రహదారి భద్రత స్టాల్‌ను సందర్శకులు మరియు ముఖ్య అతిథులు ఆసక్తిగా పరిశీలించి అభినందించారు. రహదారి ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రహదారి నిబంధనల ప్రాధాన్యతను విద్యార్థులు తమ ప్రాజెక్టుల ద్వారా స్పష్టంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ, ఇలాంటి రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లను విద్యార్థులు అధిక సంఖ్యలో సందర్శించి తమ విజ్ఞానాన్ని విస్తరించుకోవాలని, ముఖ్యంగా రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## విశ్రాంతి ఉద్యోగుల సంఘానికి ఫర్నిచర్ వితరణ

**సూర్య, నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండల విశ్రాంతి ఉద్యోగుల సంఘానికి బుధవారం టిఆర్ఎస్ పార్టీ నాయకుడు బిసి సంఘం కార్యదర్శి పేరుపల్లి సాయిబాబా ఫర్నిచర్ వితరణ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగులు పేరుపల్లి సాయిబాబా ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు భూపాల్, కిష్టయ్య, శ్రీనివాస్ చారి, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తమ విదులను బాధ్యతగా చేపట్టాలి

**- ఎంపీడీవో నరేష్**

**సూర్యలింగంపేట్**



ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతగా చేపట్టాలని ఎంపీడీవో నరేష్ అన్నారు.ఆయన బుధవారం లింగంపేట్ మండలంలోని శెట్పల్లి గ్రామం పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ సమక్షంలో గ్రామస్థాయి ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒకరు తమ విధులను బాధ్యతయుంగ నిర్వహించాలని సూచించారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్, పాలకవర్గ సభ్యులు గ్రామ అవృద్ధికి పాటుపడాలన్నారు.ఇట్టి సమావేశంలో పలు అభివృద్ధిపై పనులపై తీర్మానం చేశారు.ఈ సమావేశంలో ఉప సర్పంచ్ మన్నే బాలయ్య, లింగా గౌడ్,ఆంజనేయులు,అంజాగౌడ్,రుక్మవ్వ, రాజమణి,పద్మ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వినయ్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలం చిక్లీ గ్రామ కాంగ్రెస్ నాయకులు బుధవారం ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డిని ఆర్మూర్ పీవీఆర్ భవన్లో మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అలాగే గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేపించాలని కోరారు. వినయ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,మాజీ విండో ఛైర్మన్ అశోక్, సర్పంచ్ భూమయ్య,ఉపసర్పంచ్ సతీష్,షబ్బీర్, రాజు,రంజిత్, శేఖర్, భూమేష్,రమేష్,మండల యూత్ అధ్యక్షుడు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**సూర్యబీర్కూర్**



బీర్కూర్ మండల బరంగేడిగి గ్రామంలో అభివృద్ధి పనులు అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం మండల పంచాయతీ అధికారి శ్రీనిధికి కార్యవర్గ సభ్యులు వినతి పత్రాన్ని అందించారు. సర్పంచ్ అనిల్ మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులలో భాగంగా మట్టిని, డ్రైనేజీల నుండి చెట్ల పొదలను శుభ్రం చేస్తున్న సమయంలో కొంతమంది వ్యక్తులు కావాలని అడ్డుకుంటున్నారని గ్రామపంచాయతీ కార్యవర్గ సభ్యులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అట్టి వారిపై చర్యలు తీసుకొని అభివృద్ధికి అడ్డు తగలకుండా సహకరించాలని వారు తెలియజేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఉపసర్పంచ్ ప్రవీణ్ దేశాయ్ కార్యవర్గ సభ్యులు గ్రామస్తులు ఉన్నారు.

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సీఎంఆర్ చెక్కుల పంపిణీ

**సూర్య కామారెడ్డి/ రామారెడ్డి**



ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు రామారెడ్డి మండల్ పోసానిపేట్  గ్రామానికి చెందినవారికి సీఎంఆర్ చెక్కు పంపిణీ చేయడం జరిగింది. వీరికి మంగలి రవీందర్ చెక్ విలువ 48600 పోతుల లత  లింగారెడ్డి చెక్ విలువ 26000 పంపిణీ చేసినట్లు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గీరెడ్డి మహేందర్రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోసానిపేట గ్రామ మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ గంగ్ర అంజయ్య వార్డు మెంబర్ రాజమణి గీరెడ్డి కృష్ణారెడ్డి ఇంద్రమ్మ కమిటీ నెంబర్  బండి పోచయ్య పోసానిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుద్దాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 2 లక్షల బీమా చెక్ అందజేత

**సూర్యలింగంపేట్**

లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన పొట్టివారి విజయకు బుధవారం 2 లక్షల బీమా చెక్కును ఐఓబి బ్యాంకు మేనేజర్ నవకాంత్ అందజేశారు.గత మూడు సంవత్సరాల క్రితం పొట్టి వారి రామస్వామి జననీ సురక్ష క్యాంప్ లో పిఎంఎస్బివై,పీఎంజెజెబివై ఇన్సూరెన్స్ చేశారు.ఇతను సంవత్సరం క్రితం అనారోగ్య కారణాల వలన మృతి చెందడంతో చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల భీమా చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐఓబి బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్ స్వామి,గ్రామానికి చెందిన మన్నె కృష్ణ పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి వార్డు సభ్యులు సహకరించాలి...!

**- మహిళా సర్పంచ్ స్రవంతి గౌడ్**

**- ఉప సర్పంచ్ నాగరాజు**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని అన్నసాగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ స్రవంతి గౌడ్   ఉప సర్పంచ్ నాగరాజు ఆధ్వర్యంలో మొదటి పంచాయతీ సభ్యుల సమావేశం నిర్వహించారు సమావేశంలో గ్రామంలోని వివిధ అంశాల గురించి చర్చించి రాబోయే రోజుల్లో గ్రామాభివృద్ధికి సభ్యులందరూ సహకరించాలని సర్పంచ్ స్రవంతి గౌడ్ కోరారు అనంతరం సభ్యులు తమ తమ వార్డులలో ఉన్న సమస్యలను గురించి సర్పంచ్ స్రవంతి గౌడ్ కు వివరించగా తొందరలో సమస్య పరిష్కారానికి దారులు చూద్దామని గ్రామంలో ప్రధాన సమస్య అయినటువంటి నీటిపై మొదట చర్యలు తీసుకోవాలని సర్పంచ్ స్రవంతి గౌడ్ అధికారులకు  వార్డు సభ్యులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నాగరాజు వార్డు సభ్యులు  పంచాయతీ కార్యదర్శి, కారోబార్ తదితరులు పాల్గొన్నారు..

## మున్నూరు కాపు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్లకు ఆత్మీయ అభినందన సభ.

**- జిల్లా నలుమూలల నుండి గెలిచిన అభ్యర్థులకు స్వాగతం...**

**- ఆకుల శ్రీనివాస్ రావు పటేల్.**

**సూర్య కామారెడ్డి టౌన్.**

మున్నూరు కాపు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు కోఆర్డినేటర్లకు మరియు జిల్లా బాధ్యులకు తెలియజేయునది ఏమనగా తేదీ 9 .01.2026 శుక్రవారం ఉదయం 12 గంటలకు స్థానిక వశిష్ట డిగ్రీ కాలేజ్ విద్యానగర్ కాలనీ లో నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు సర్పంచ్ మరియు ఉప సర్పంచ్లకు ఆత్మీయ అభినందన సభ కార్యక్రమం జిల్లా శాఖ పక్షన ఏర్పాటు చేయడమైనది, కావున అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు నూతన ఎంపికైన సర్పంచ్ ఉప సర్పంచ్లు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు పటేల్ ప్రధాన కార్యదర్శి పిట్టిగాడి అంజయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు మున్నూరు కాపు కుల బాంధవులు కోరారు.